


నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

గురువారం 26-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 306 రూ॥ 6.00




# రాజకీయ శిఖరం.. పాలనా సౌధం!

- దేశమంతా నలుదిశలా మారు మరోగుతున్న నమో మంత్రం.
- 12 ఏళ్లుగా దేశమంతా వెలుగుతున్న ప్రజా కిరణం.
- 25 సంవత్సరాలుగా పాలనాపెద్దగా సుదీర్ఘ ప్రయాణం.
- మోడీ రికార్డును బ్రేక్ చేయడం భవిష్యత్తుభారతం లో ఎవరికీ సాధ్యం కాదు.
- భారతావని ఉన్నంత వరకు ఈ రికార్డ్ పదిలం.
- అది ఒక్క నరేంద్రదామోదర్ దాస్ మోడీ కే సొంతం.
- మోడీ అనే పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే సంతకం.
- 13 ఏళ్లపాటు గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవలు!
- ఓటమి ఎరగని నాయకుడుగా రికార్డులు.



- మూడు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా గెలుపు.
- ఆ వెంటనే ప్రధానిగా మూడు సార్లు వరుస గెలుపులు.
- ఏడు సార్లు వరుసగా గుజరాత్ లో బీజేపీ గెలుపులు.
- దేశమంతా గుజరాత్ మోడల్ తో అభివృద్ధి పునాదులు.
- ప్రధానిగా దేశమంతా కాషాయ జెండా ఎగురవేసిన ఏకైక నాయకుడు.
- "మోడీ,అమిత్ షా" ద్వయం అంటేనే అదో రాజకీయ వ్యూహం.
- ఆ ద్వయాన్ని ఎదుర్కొలేక గిలగిల లాడుతున్న కాంగ్రెస్.
- ఇంకా 25 ఏళ్ళు వుంది.. మరింత ముందుంది అని చెప్పిన ఏకైక నాయకుడు.
- ఇంకా రెండు సార్లు ప్రధానిగా పని చేయగల ఆరోగ్యం మోడీ సొంతం.
- దేశ ప్రజల ఆశీర్వాదమే మోడీ బలం.
- ఇప్పటికే విశ్వ గురువుగా ప్రపంచమే కొనియాడుతున్న నాయకత్వం.

## ఆకాశమంత వ్యక్తిత్వం..ఎవరికీ అంతు చిక్కని చాణక్యం!

**హైదరాబాద్, నేటిధాత్రి:**

జనం నమ్మకాన్ని నిలబెట్టే వారే నాయకుడు. జనం ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించేవారే పాలకులు. అలా జనం గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకొని 25 సంవత్సరాలుగా పాలకుడుగా కొనసాగుతున్న ఏకైక నాయకుడు, పాలకుడు ప్రదానమంత్రి నరేంద్ర మోడీ. దేశ ప్రజలంగా విశ్వగురువుగా కీర్తించుకుంటున్న ఏకైక నాయకుడు కూడ ప్రధాని నరేంద్ర మోడీ. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాయకులలో ఏ ఒక్కరినీ ప్రజలు అంత గొప్పగా పిలుచుకోవడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత దేశం ప్రపంచ దేశాలకు దిక్సూచీగా మార్చిన నాయకుడిగా లోకమే గర్వపడుతున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ. మన దేశంలోనే ఎవరెస్టు శిఖరమంత ఎత్తు ఎదిగిన ఒకే ఒక్కడు ప్రదాని నరేంద్ర మోడీ. తరతరాలకు ఆదర్శంగా నిలిచేలా తన పాలనా విధానాన్ని ఒక సౌధంలా నిర్మించి నాయకుడు కూడా మోడీయే కావడం విశేషం. ఇన్ని సుగుణాలు కలిగిన నాయకుడిగా దేశమంతా చూస్తున్న ఒకే ఒక్క నాయకుడు నరేంద్ర మోడీ. అందుకే గత ఇరవై ఐదు సంవత్సరాలుగా నిర్విరామంగా, నిరంతరంగా అటు నాయకుడుగా, ఇటు పాలకుడిగా తన కర్తవ్యం నిర్వహిస్తున్న ఏకైక ప్రజాపెన్నిది నరేంద్ర మోడీ. ఆయనది ఆకాశమంత వ్యక్తిత్వం. అందుకే దేశ ప్రజలకు నరేంద్ర మోడీ నాయకత్వం అంత ఆరాధనత్వం. సహజంగా నాయకులకు జేజేలు కొట్టడం వేరు. కాని జనం ఆదార్యడిగా కొలుస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ. ఇక రాజకీయంగా ఆయన వేసే అడుగులు ఎవరికీ అంతు పట్టవు. ఆయన వ్యూహాలు చేధించే నాయకుడు దేశంలోనే లేరు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన 13 సంవత్సరాల పాటు పాలించారు. అక్కడి నుంచి నేరుగా దేశ ప్రదానిగా పాలకుడిగా మారారు. విశ్వ విజేతను విశ్వ గురువుగా కొనియాడబడుతున్నారు. అది కేవలం బిజెపి పార్టీ నాయకులే కాదు, అన్ని వర్గాల ప్రజలు ఆయను విశ్వగురువుగా గుర్తిస్తున్నారు. కీర్తిస్తున్నారు. మోడీ తప్ప దేశాన్ని కాపాడే నాయకత్వం మరొక పార్టీకి గాని, నాయకుడికి గాని లేదని ప్రజలు పన్నెండేళ్ల క్రితం తీర్మానించుకున్నారు. నాటి నుంచి



నరేంద్ర మోడీ మాత్రమ కావాలని ఎన్నుకుంటున్నారు. పాలకుడిగా చూసుకుంటున్నారు. ఆ పాలకుడే మన ప్రాణాలకు రక్ష అనుకుంటున్నారు. అందుకే గుజరాత్‌కే పరిమితమైన బిజేపిని దేశ మంతా విస్తరింపజేసిన ఏకైక నాయకుడు నరేంద్రమోడీ. ఒకప్పుడు కొన్ని రాష్ట్రాలకే పరిమితమైన బిజేపి ఇప్పుడు దేశమంతా కాషాయ మయం చేసిన నాయకుడు నరేంద్ర మోడీ. ఎవరూ ఊహించనంత ఎత్తులో బిజేపిని నిలబెట్టారు. భవిష్యత్తు తర తరాలకు చెక్కు చెదరని పునాదులు బిజేపికి వేస్తున్నారు. దేశమంతా వినిపించే ఏకైక నామం నరేంద్ర మోడీ. దేశమంతా కొలిచే ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ. ఏ రాష్ట్రంలోనా సరే బిజేపి గెలవాలంటే, గెలిచినా బిజేపి పాలించాలంటే ప్రజలు చూసి ఎన్నుకునేందుకు చూసే ఏకైక దారి నరేంద్ర మోడీ. అందుకే గుజరాత్ నుంచి ఆయన నేరుగా దేశ నాయకుడిగా ఎదిగారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఆయన రాష్ట్ర అభివృద్ధికి వేసిన దారులు దేశమంతా చూసింది. గుజరాత్ మోడల్ అన్ని రాష్ట్రాలు కావాలని కోరుకున్నాయి. చివరికి దేశానికే నరేంద్ర మోడీ నాయకత్వం కావాలిన కోరుకున్నారు. అందుకే 2014 ఎన్నికల్లో మొదటిసారి బిజేపి సంపూర్ణ మెజార్టీతో విజయదుందుబి మోగించింది. అక్కడ మొదలైన విజయయాత్రలు ఇక పెరుగుతూనే వున్నాయి. 2019 ఎన్నికల్లో తిరుగులేని శక్తిగా బిజేపి మారింది. ఎదరులేని నాయకుడిగా మోడీ ఎదిగారు. మోడీకి ఎదరు నిలబడి రాజకీయాలు చేసేవారు కరువయ్యారు. ఎవరెన్ని ప్రచారాలు చేసినా, ఎన్ని రకాలుగా ప్రజల ఆలోచనల్లో మార్పులు తీసుకురావాలని చూసినా కుదలేదు. దేశ ప్రజల గుండెల్లో వున్న ఏకైక నాయకుడుగా కొలువబడుతున్న నాయకుడు ప్రధాని మోడీ. దాంతో ఏ పార్టీ ఆయనను కదలించలేపోతున్నాయి. గత ఎన్నికల ముందు ప్రతిపక్షాలు చేసిన కొంత అరాజకీయం వల్ల బిజేపికి కొంత మెజార్టీ తగ్గింది. కాని మోడీ చరిష్మా ఏ మాత్రం తగ్గలేదు. పైగా మోడీలో మరింత కసి పెంచింది. అందుకే ఆ తర్వాత జరిగిన రాష్ట్రాల ఎన్నికల్లో బిజేపి అనూహ్య విజయాలే కాదు, అపూర్వ విజయాలు అందుకుంటూ వచ్చింది. మూడు రాష్ట్రాలలో హాట్రిక్ విజయాలను సొంతం చేసుకున్నది. డిల్లీ రాష్ట్రాన్ని కూడా బిజేపి వశం చేసుకున్నది. ఇలా అప్రతిహాత విజయాలు చూసిన నాయకుడు దేశంలోనే ఎవరూ లేరు. పాలకుడిగా ఏకంగా 8వేల, 9వందల, 37 రోజులు పూర్తి చేసుకున్న నాయకుడిగా నరేంద్ర మోడీ రికార్డులకెక్కారు. అయితే ముఖ్యమంత్రిగా సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ 24 సంవత్సరాలకు పైగా పూర్తి చేసుకున్నారు. తర్వాత రికార్డు పశ్చిమబెంగాల్ సిఎంగా పనిచేసిన మాజీ దివంగత ముఖ్యమంత్రి జ్యోతిబసు సుమారు 24 సంవత్సరాలు పనిచేశారు. ప్రధానిగా నరేంద్ర మోడీ సరికొత్త రికార్డు సృష్టించేదుకు రాజకీయ పాలనా ప్రయాణం సాగిస్తున్నారు. దేశానికి తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ సుమారు 17 సంవత్సరాల పాటు పనిచేశారు. తర్వాత 15 సంవత్సరాలకు పైగా ఇందిరాగాంధీ ప్రదానిగా పనిచేశారు. మూడోసారి ప్రధాని అయిన మోడీ ఈ సారి పాలనా సమయం పూర్తయ్యే సరికి ఇందిరాగాంధీ రికార్డును సమం చేస్తారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిస్తే నెహ్రూ రికార్డును కూడా దాటేస్తారు. అందుకే ఈ మధ్య ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు బాగా వైరల్ అయ్యాయి. తనుకు ఇప్పుడు 75 సంవత్సరాలు. ఇంకా 25 సంవత్సరాలు ముందున్నాయి అన్నారు. అంటే ఇంకా కనీసం ఆయన రెండు సార్లు ప్రధానిగా పనిచేసేందుకు కూడా సిద్దంగా వున్నట్లు చెప్పకనే చెప్పారు. మరో రెండు సార్లు మోడీ ప్రధాని అయితే ఆయన రికార్డు కొన్ని వేల సంవత్సరాల వరకు కూడా పదిలంగానే వుంటుందని అనుకోవాలి. ఆ తర్వాత కూడా మోడీ రికార్డును తిరగరాసే నాయకుడు వస్తాడన్న నమ్మకం లేదు. ఇంత సుధీర్ఘ కాలం పాటు పాలకుడిగా అవకాశం రావడం అనేది సామాన్యమైన విషయం కాదు. దేవుడు తనని ఏదో ఒక కార్యం మీద పంపించాడని మోడీ చెప్పినట్లే నిజం కూడా కావొచ్చు. లేకుంటే ఒక నాయకుడికి ఇంత ఛరిష్మా ఏమిటి? ఆయన అంటే దేశ ప్రజలు ఇంతగా ఆదరించడమేమిటి? రికార్డులన్నీ ఆయనే తిరగ రాయడమేమిటి? ఇంత వయసులో కూడా నవయువకుడిగా వుండడం ఏమటీ? ఏదో ఒక తెలియని శక్తి ఆయనను నడిపిస్తుందని చెప్పడంలో సందేహం లేదు. అది సామాన్యులకు సాద్యమయ్యేది కాదు. ప్రధాని మోడీకి సన్నిహితుడు, స్నేహితుడిగా వున్న అమిత్‌షాతో కలిసి వేసే రాజకీయ పాచికలకు ఎదురుండదు. తిరుగుండదు. దేశ ప్రజల ఆశీర్వాదమే మోడీ బలం. మోడీ నాయకత్వమే దేశానికి ధైర్యం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



గురువారం 26-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 306 రూ॥ 6.00



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025



గురువారం 26-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 306 రూ॥ 6.00




## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

●నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత

●బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు

హైదరాబాద్, నేటిధాత్రి:
అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని

12 లో



## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

●అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం

●స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం

●ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:
గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక



వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్ధిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం

04 లో

## పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల కేసు

### స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు



హైదరాబాద్, నేటిధాత్రి:
పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

## రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావడం కల్ల

●రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావడం కల్ల

●అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి: హరీష్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ లాబీలో హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. అసెంబ్లీ నిర్వహణపై కూడా ఆయన విమర్శలు చేశారు. సభను సమయానికి ప్రారంభించడం లేదని, టీ బ్రేక్ పేరుతో గంటల తరబడి వాయిదాలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి రావడం, మంత్రుల సంసిద్ధత వంటి కారణాలతో సభను తరచుగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష గొంతును నొక్కుతున్నారని ఆరోపించిన హరీష్, అసెంబ్లీని మరో వారంరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్‌ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక, రాజకీయ నష్టం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇక ఉద్యోగాల అంశంపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని వ్యాఖ్యానించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, మొత్తం 16 నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డుల పరిస్థితిపై కూడా హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 సంక్షేమ బోర్డులు ఉన్నప్పటికీ, వాటిలో



16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని, మిగిలిన 17 బోర్డులకు కార్యాలయాలు కూడా లేవని తెలిపారు. కార్పోరేషన్లకు కేటాయించిన నిధుల్లో 99 శాతం లాప్స్ అవుతున్నాయని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

●నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల

●పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా



### ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి

●కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు : జీవన్ రెడ్డి

జగిత్యాల, నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని

04 లో



### కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి

అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసులు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే

12 లో

## రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు



●డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు

●కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి

●కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా

12 లో

## కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

●ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు ●పునరుద్ఘాటించిన బీఆర్‌ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా-ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా-ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్-టు-బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.



### సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

●విద్యుత్ బాకాయిలు మాఫీ చేయండి

●డిప్యూటి సీఎం భట్టికి కేటీఆర్ వినతి

హైదరాబాద్,నేటిధాత్రి:
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారంపై తుమ్మలకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు

12 లో

## సామాజిక న్యాయాన్ని కూడా పాటించాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కల నెరవేరే సమయం ఆసన్నమవుతున్న తరుణంలో సామాజిక న్యాయాన్ని కూడా పాటించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఆ రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల కోసం సబ్ కోటా ఉండటం అంతే ముఖ్యం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లును ప్రస్తుత లోక్ సభ సమావేశాల్లోనే ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో కవిత స్పందించారు. "మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించకపోవడం అంటే మెజారిటీ ప్రజలను మోసం చేయటమే" అని పేర్కొన్నారు. చట్టసభల్లో సామాజిక సమానత్వం రావాలంటే ఓబీసీ మహిళల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాల్సిందేనని అన్నారు. రిజర్వేషన్లలో రిజర్వేషన్ ఉంటేనే సామాజిక న్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

### మళ్లీ పోరాటం తప్పదు

ఓబీసీ మహిళలకు ఉప కోటా లేకుండా ముందుకు వెళ్లాలని కేంద్రం భావిస్తే మరోసారి పోరాటం తప్పదని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. మహిళ రిజర్వేషన్ల బిల్లు కోసం ఏ విధంగా పలు రాజకీయ పార్టీలను, మహిళ సంఘాలను ఏకం చేసి ఢిల్లీలో దీక్ష చేస్తామో... అదే విధంగా మరోసారి పోరాటం చేస్తామన్నారు. మహిళ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్ లో పెట్టిన సందర్భంలోనే తాము ఈ డిమాండ్ చేశామని కవిత గుర్తు చేశారు. ఓబీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వకుండా మహిళా రిజర్వేషన్లు వచ్చినా... ఆయా వర్గాల ఆడబిడ్డలకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం దక్కదని కవిత ఆందోళన వ్యక్తం చేశారు.



### అన్ని వర్గాలకు మేలు చేయటమే సామాజిక న్యాయం

దేశంలో అన్ని వర్గాలకు మేలు చేయటమే సామాజిక న్యాయమని కవిత అన్నారు. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ఓబీసీ వర్గాల మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించకపోతే వారికి ఎలా న్యాయం దక్కుతుందని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు రాజ్యాంగబద్ధ వాటా ఉందని...కానీ ఓబీసీల పరిస్థితి ఏంటనీ నిలదీశారు. ఈ విషయంలో అన్ని పార్టీల నాయకులు, ఆయా పార్టీల్లో ఉన్న ఓబీసీ మహిళ నేతలు, మహిళా సంఘాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఓబీసీ మహిళలకు ఉప కోటా కేటాయించే వరకు జాగృతి తరఫున మరోసారి పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

### మహిళ బిల్లు ఆమోదం పొందటం లో కీలక పాత్ర

దేశ రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో జాగృతి అధ్యక్షురాలుగా తాను, తమ నాయకులు చేసిన పోరాటం ఫలితంగా మహిళ రిజర్వేషన్ల బిల్లుకు ముందడుగు పడిందన్నారు. దేశంలోని 18 రాజకీయ పార్టీలను, మహిళా సంఘాలను, పలు ప్రజా సంఘాలను ఏకం చేసి జంతర్ మంతర్ సాక్షిగా నిరాహార దీక్ష చేశామని గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ల బిల్లు తెచ్చే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, మేధావులతో చర్చలు, పలు నిరసన కార్యక్రమాల ద్వారా ఈ అంశాన్ని జాతీయ అజెండాగా మార్చగలిగామని తెలిపారు. ఇదే సందర్భంగా ఓబీసీ మహిళ కోటా కేటాయిస్తూ సామాజిక న్యాయం కూడా చేయాలని కోరారమని చెప్పారు. మహిళల కోటాలో ఓబీసీ సబ్ కోటా ప్రస్తావన లేకపోవడం విచారకరమని అన్నారు. కేంద్రం ఓబీసీ కోటాపై స్పందించాలని డిమాండ్ చేశారు.

●మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఎంత ముఖ్యమో.. ఓబీసీ మహిళలకు సబ్ కోటా అంతే ముఖ్యం.

●ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించకపోవడం అంటే మెజారిటీ ప్రజలను మోసం చేయటమే.

●సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం లేని మహిళా రిజర్వేషన్ల బిల్లు అసంపూర్ణమే.

●అన్ని వర్గాలకు మేలు చేసినప్పుడే అసలైన సామాజిక న్యాయం.

●మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాల్సిందే.

●లేదంటే జాగృతి తరఫున దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం.

●తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల
- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా



## ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి

జగిత్యాల, నేటిధాత్రి:

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం

చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అదుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# అసెంబ్లీలో ఇప్పసారా రచ్చ..

## రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రుల ఆగ్రహం..



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ అసెంబ్లీలో ఇప్పసారా అంశంపై చర్చ రభసకు దారి తీసింది. ఇప్పసారాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తన వెర్షన్ వినిపించగా.. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సెటైర్ వేశారు. ఇప్పసారా అంటే ప్రభుత్వానికి నవ్వులాటగా ఉందని మండిపడ్డారు. ఇప్పసారా తయారుచేస్తే ఇందిరమ్మ పేరు మాత్రం పెట్టొద్దని అన్నారు. దీంతో మంత్రులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇప్పసారా గురించి మాట్లాడుతూ ఇందిరమ్మ పేరు తీయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాకేష్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'ఇందిరాగాంధీపై అంత కక్ష ఎందుకు?. మహిళా నేతను కించపరిచారు. రాకేష్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. సంక్షేమ పథకాలకు మాత్రమే ఇందిరమ్మ పేరు పెడతాం. సంక్షోభం తెచ్చేవాటికి కాదు' అని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. మహిళలకు బీజేపీ ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. రాకేష్‌రెడ్డి నోరు జారారని, క్షమాపణ చెప్పాల్సిందేనని అన్నారు.

### నేను ఇందిరాగాంధీని అవమానించలేదు: రాకేష్‌రెడ్డి

తాను ఇందిరాగాంధీని అవమానించలేదని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి స్పష్టం చేశారు. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..' ఇందిరాగాంధీ ఉక్కు మహిళ.. ప్రపంచస్థాయి నేత. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు ఇందిరమ్మ పేరు పెడుతుంటారు. ఇప్పసారా పథకానికి గొప్ప మహిళానేత ఇందిర పేరు పెట్టొద్దని.. గౌరవంతో సూచించా గానీ అవమానించాలని కాదు. నా వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పు లేదు. తమాషా చేస్తున్నారా అంటూ నన్ను బెదిరిస్తారా?. నేనేం తప్పు మాట్లాడానో రికార్డులు పరిశీలించండి. అవసరమైతే హౌస్ కమిటీ వేయండి. క్షమాపణ చెప్పాల్సి వస్తే చెబుతా. మాజీ ప్రధాని ఇందిర అంటే మాకు ఎప్పుడూ గౌరవమే' అని అన్నారు..

# మద్యం అధిక ధరల అమ్మకాలపై చర్యలెప్పుడు






దుగ్గొండి మండలంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు

- దుగ్గొండి మండలంలో మద్యం దుకాణాలపై చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు
- బెల్టు షాపులపై మమకారం.. గుడుంబా అమ్మకాలపై దాడులు
- బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

దుగ్గొండి,నేటిధాత్రి:

దుగ్గొండి మండలంలో ప్రభుత్వ అనుమతులతో నిర్వహిస్తున్న మద్యం దుకాణాలల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. దుగ్గొండి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో వందల కొద్ది అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న కాని ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం వాటిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'దుగ్గొండి మండలంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు" అనే వార్త శీర్షికను నేటి ధాత్రి దినపత్రిక ప్రచురించిన విషయం తెలిసిందే. మీ కథనంపై స్పందించిన ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని నేటిధాత్రి ప్రతినిధులతో తెలిపినప్పటికీ రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోవడంలో మాట తప్పడం పట్ల ఆంతర్యం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నాటుసారా అమ్మకాలపై ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ గ్రామాలలో బెల్ట్ షాపులు గుడుంబా అమ్మకాలు ఒకే దుకాణాలలో జరుగుతున్నప్పటికీ గుడుంబా స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల నిర్వహణపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల రోజువారి కూలికి వెళ్లే సాధారణ ప్రజలు గ్రామాల్లో మద్యానికి బానిసై వారి కుటుంబాలు ఇచ్చిన పరిస్థితి లేనుకుంటున్నాయని పలువురు సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుగ్గొండి మండల కేంద్రంలో ఒక మద్యం షాపు గిన్నిబావిలో రెండు మద్యం షాపులలో బెల్ట్ షాపుల పేరుతో అధిక ధరలకు చేపడుతూ సిండికేట్ పేరుతో దందా నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శలు ఎదురవుతున్నాయి. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులకు వివరణ కోసం సంప్రదించక గత కొన్ని రోజులు స్పందించకపోవడం గమనార్హం.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం



- అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం
- స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం
- ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:

గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ

ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్దిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. ఇప్పటికే పూర్తయి.. ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వీలైనంత త్వరగా లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఖైరతాబాద్‌లో 5 ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టేందుకు శంకుస్థాపన చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. చిన్న చిన్న రిపేర్ల కారణంగా వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇంకా లబ్దిదారులకు అందజేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీని దృష్టిలో పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ కమిటీలు చెప్పే వారికే ఇళ్లు ఇస్తామంటున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. అల్లుడు వస్తే ఏడుంటడు, బిడ్డ వస్తే ఏడుంటడు అని గతంలో మాట్లాడిన కేసీఆర్.. గత పదేళ్ళలో అసలైన పేదలకు ఇళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ అధినేతపై ఎమ్మెల్యే వంశీ కృష్ణ మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు సైతం కాలం చెల్లడంతో అవి శిథిలావస్థకు చేరాయని పేర్కొన్నారు. వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బ్జడెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ. 5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గానికి నాలుగున్నర లక్షల ఇళ్లు అన్ని పల్లా మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నియోజకవర్గానికి అన్ని ఇళ్లు ఉంటాయా అంటూ సందేహం వ్యక్తం చేశారు. సభను పక్కదారి పట్టించడమే ఏజెండాగా పెట్టుకున్నారని పల్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల కోసం పెట్టిన బ్జడెట్‌ను బీఆర్ఎస్ విమర్శిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బడ్జెట్ పుస్తకాలను చించి పేదలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించారంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిప్పులు చెరిగారు.

# దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు
- దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ సరఫరా
- బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం
- పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానికే ప్రాధాన్యం
- ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ మరోమారు ప్రకటన

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

పైపులతో నేచురల్ గ్యాస్ కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధరల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారంనాడు ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటీఫికేషన్ ఇచ్చామని, నిర్దిష్ట కాలపరిమితి లోపు దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తామని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయించామన్నారు. మంగళవారంనాడు 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలకు కళ్ళెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పులూ లేవనీ సుజాత శర్మ వివరించారు. కనెక్షన్‌తో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్‌కు 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఎప్పటిలాగానే కొనసాగుతుందని సుజాత శర్మ స్పష్టం చేశారు. ఇదిలావుంటే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుంది.కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రంతప్పనిసరి. మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశించిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ప్రభుత్వం. వీటి అమలును పర్యవేక్షించడం సహా సమ్మతిని నిర్ధారించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డ్ నోడల్ అథారిటీకి బాధ్యతలు అప్పగించింది.

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి



- భవిష్యత్‌పై స్పష్టత ఉండాల్సిందే
- యువత స్వశక్తితో ఎదగడానికి ప్రయత్నించాలి
- కుప్పం జాబ్ మేళాలో నారా భువనేశ్వరి

చిత్తూరు, నేటిధాత్రి:

విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి

**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోరె చంద్రయ్య మంగళవారం రోజు మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించి,వారి కుటుంబాన్ని ప్రగడ సానుభూతి తెలియజేశారు మృతుడి కుటుంబానికి 5000 /- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తనవెంట వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల సమ్మయ్య, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన ఏడీఏ బిక్షపతి




**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండలంలో మట్టి నమూనాల సేకరణపై బుధవారం రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. జహీరాబాద్ ఏడీఏ బిక్షపతి మాట్లాడుతూ, ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి 10 మట్టి నమూనాలు సేకరించి రైతులకు మట్టి ఆరోగ్య కార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్డుల ద్వారా సమతుల్య ఎరువుల వినియోగం వల్ల ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని, భూసారం కాపాడబడుతుందని అధికారులు సూచించారు.

# రాష్ట్ర కార్యవర్గంలోకి ఫోటోగ్రాఫర్ మండ కార్తీక్ గౌడ్ కు చోటు.




**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ కార్యవర్గంలో నర్సంపేట డివిజన్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ మండ కార్తీక్ గౌడ్‌కు చోటు దక్కింది. రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా కమిటీ అనుమతి మేరకు రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా మండ కార్తీక్ గౌడ్‌కు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియామక పత్రాన్ని అందజేశారు. మండ కార్తీక్ గౌడ్ గతంలో చెన్నారావుపేట మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులుగా, నర్సంపేట డివిజన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, గత రెండు సంవత్సరాలుగా జిల్లా కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర సంఘం, జిల్లా సంఘం అనుమతితో రాష్ట్ర కార్యవర్గంలోకి అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గంలోకి చోటు కల్పించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల ఫోటోగ్రాఫర్లకు మండ కార్తీక్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం




**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని అన్ని గ్రామాల బూత్ లెవెల్ అధికారులకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పైన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు ప్రత్యేక శిక్షణ అధికారులచే నిర్వహించడం జరిగింది. ఈశిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ బి.రాజేశ్వరి హాజరై బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో గిర్ధవార్లు రాజ్ కుమార్, కమలేశ్వర్, గ్రామ పాలన ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం ఏడాది అయినా లబ్ధిదారులకు ప్రయోజనం అందలేదు




**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండలంలో గృహ జ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న పలువురు లబ్ధిదారులకు ఏడాది గడిచినా ఇప్పటికీ ప్రయోజనం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజా బాట" కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలనలో లో వోల్టేజ్ సమస్యలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి బాలకృష్ణ, లైన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ చారి, బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్, సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

# సిరిసిల్ల లో 28వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం

**పెండింగ్లో ఉన్నటువంటి కేసులు మెగా లోక్ ఆదాలత్ ద్వారా పరిష్కరించుకోండి....**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.....**



**సిరిసిల్ల టౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఈనెల 28వ తేదీ శనివారం రోజున నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. ఈలోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. జుడీషియల్ శాఖ అందించిన ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు. కాబట్టి తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# డంపింగ్ యార్డ్‌లో చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేయాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్**

**పాకాల రోడ్డులో డంపింగ్ యార్డ్ సందర్శన**



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేయాలని పారిశుధ్య నిర్వహణను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నర్సంపేట పట్టణ శివారులోని మెడికల్ కాలేజ్ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి



సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపైకి వచ్చిన చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో తొలగింపజేశారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా, దుర్వాసన మరియు అనారోగ్య సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేయాలని, పారిశుధ్య నిర్వహణను పటిష్టంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెత్తను సకాలంలో తరలించి శాస్త్రీయంగా నిర్వీర్యం చేయాలని, ప్రజారోగ్యానికి ఇబ్బంది కలగకుండా డంపింగ్ యార్డ్ వద్ద సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మాదాసి రవి, అయూబ్ ఖాన్, పొన్నాల మనిషా ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట ప్రభాకర్, కీసర వెంకటేశ్వర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల హవ

**గ్రామాలలో ప్రధాన సమస్యగా మారుతున్న మద్యం దుకణాలు అర్ధరాత్రి వరకు అదుబాటులో మద్యం**




పరకాల, నేటిధాత్రి: మండలంలోని పలుగ్రామాలలో అక్రమ మద్యం విక్రయాలు రోజురోజుకు విస్తరిస్తూ సామాజిక సమస్యగా మారుతున్నాయి. అధికారిక మద్యం దుకాణాలు ఉన్నప్పటికీ, వాటిని పక్కనబెట్టి గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు పుట్టుకొస్తుండటం గ్రామస్తుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. నియమ నిబంధనలను పట్టించుకోకుండా కొందరు వ్యక్తులు ఇళ్లలోనే మద్యం నిల్వచేసి విక్రయాలు నిర్వహిస్తూ సులభంగా డబ్బు సంపాదనకు పాల్పడుతున్నారు. ప్రత్యేకంగా సాయంత్రం మొదలుకొని అర్ధరాత్రి వరకు ఈ బెల్ట్ షాపులు రద్దీగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో పని ముగించుకున్న తరువాత చాలా మంది ఈ ప్రాంతాలకు వెళ్లడం అలవాటుగా మారింది. యువత ఈ అలవాటుకు బానిసలవుతుండటంతో వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతోందని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వినియోగం పెరగడం వల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు అధికమవుతున్నాయి. కొందరు కుటుంబాలు అప్పుల బారిన పడుతున్న పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. మహిళలు, వృద్ధులు ఈ పరిస్థితుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి శాంతి భంగం చెంది కుటుంబ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామ శాంతిభద్రతలకు ఈ పరిస్థితులు సవాలుగా మారుతున్నాయి. ఇలా గల్లీ గల్లీకి విస్తరిస్తున్న బెల్ట్ షాపులు గ్రామ జీవన విధానాన్ని మెల్లగా దెబ్బతీస్తున్నాయి. సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం క్షీణించడంతో పాటు, యువతలో చెడు అలవాట్లు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరకాల మండలంలోని పలుగ్రామాలలో అక్రమ మద్యం విక్రయాలను నియంత్రించి, బెల్ట్ షాపుల పెరుగుదలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు సమాజం మొత్తం ముందుకు రావాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

# భూపాలపల్లి జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు**

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీం**




**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, బుధవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన ఏడుగురు విద్యార్థులలో ఏడుగురూ ఉత్తీర్ణులై



**జహీరాబాద్, నేటిధాత్రి:** గ్రామ సర్పంచ్, పోలీస్ పటేల్ నాగేందర్, గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన బోరేగావ్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులైన మహమ్మద్ ఇలియాస్, వై. నాగభూషణంలతో కలిసి సత్కరించారు. విద్యార్థులను కూడా ప్రశంసించారు. గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన ఏడుగురు విద్యార్థులలో ఏడుగురూ ఉత్తీర్ణులై గ్రామానికి గౌరవం తెచ్చారని గమనించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ పోలీస్ పటేల్ నాగేందర్ విద్యార్థుల కృషిని, ఉపాధ్యాయుల బోధనను, తల్లిదండ్రుల మద్దతును ప్రశంసించారు. వారు భవిష్యత్తులో మరింత విజయం సాధిస్తారని ఆయన ఆశించాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు (చి.మల్లన్న, మహ్మద్ ఖాదర్, నర్సిములు, మహ్మద్ నవాబ్, హైమావతి, లక్ష్మి, పార్వతి) గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 'పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పెట్రోల్ పంపుల వద్ద క్యూలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** ప్రస్తుతం కొనసాగుతున్న ఇరాన్–అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోంది, దీని ప్రభావం భారతదేశాన్ని కూడా ప్రభావితం చేస్తుందనే వదంతులు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఇటీవల, పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడిందని తీవ్ర ప్రచారం జరుగుతోంది. ఫలితంగా, వినియోగదారులు పెట్రోల్ పంపుల వద్దకు పోటెత్తుతున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం, ఝరసంగం, న్యాల్‌కల్, కోహిర్ మండలాలు మరియు ఇతర ప్రాంతాల్లో ప్రజలు పంపుల వద్దకు పోటెత్తుతున్నారు. వినియోగదారులు పంపుల వద్దకు చేరుకున్నప్పుడు, పెట్రోల్, డీజిల్ అందుబాటులో లేవని చెప్పడంతో, వారు ఇతర ప్రాంతాల్లోని పంపులకు వెళ్తారు. పంపు వద్దకు వినియోగదారులు అకస్మాత్తుగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, డబ్బాలు, సీసాలతో పోటెత్తడంతో గందరగోళం నెలకొంది. డీజిల్, పెట్రోల్ గురించి తీవ్రమైన తప్పుడు ప్రచారం జరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో వాహన యజమానులు, వినియోగదారులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అధికారులు ఈ విషయంపై వీలైనంత త్వరగా స్పందిస్తే పరిస్థితిని అదుపులోకి తీసుకురావచ్చని ఝరసంగం మండల్ ఎస్ఐ క్రాంతి కుమార్ పటేల్ మరియు అధికారులు తెలిపారు.

# దళితుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అశోక్




**కరీంనగర్, నేటిధాత్రి:** దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ జగిత్యాల జిల్లా రెండో మహాసభలో ఏఐడిఆర్ఎమ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా అట్టడుగు వర్గాలైన దళితులు అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితులకు దరిచేరడం లేదు. భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం జరిగినది, తరతరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్ష, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న వర్గాలు దళితులు అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్య, వైద్య, వ్యాపారాలని రద్దు చేయాలని, ఉపాధి అవకాశాల కోశం దేశ సంపదలో దళితుల వాటా కోసం సమర శంఖం పూరించడానికి 2026 ఏప్రిల్ 17,18న వరంగల్ లో జరిగే రాష్ట్ర రెండో మహాసభలకు జగిత్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. అనంతరం డిహెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా ఆర్థికంగా రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ కోసం, కుల వివక్షత కుల నిర్మూలన కోసం ఎస్సీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని నిధులు కేటాయించాలని స్వయం ఉపాధి పథకాలను అమలు చేయాలని కోరారు. ఈసందర్భంగా రెండో మహాసభలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మునుగూరి హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, ఉపాధ్యక్షులుగా సురేష్, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్, కోశాధికారిగా రాజయ్య, చిలుముల మైసయ్య, జుట్టు శేఖర్, మచ్చ అంజయ్య, గుండు నారాయణ, మునుగురి గంగనర్సయ్య, తాటికొండ నరేందర్, మోదుగుపెల్లి మల్లయ్య, బొమ్మన పురుషోత్తం, మల్లార్పు నర్సయ్యలను ఎన్నుకోవడం జరిగింది. మరో పదమూడు మందిని కార్యవర్గ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# హనుమాన్ స్వాములకు సర్పంచి ఎండి మొయిజ్ బిక్ష

**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో మతసామరస్యం వెల్లివిరిసింది. హనుమాన్ మాలధారణ చేసిన స్వాములకు రామడుగు గ్రామ సర్పంచ్ ఎండి మొయిజ్ సద్దాం ప్రత్యేకంగా భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. భక్తి, మానవత్వం మతాల కంటే గొప్పవని ఆయన చాటిచెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని, అందరూ ఐక్యంగా ఉండాలని స్వాములు ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హనుమాన్ భక్తబృందం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల్ సెట్‌లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**35 మందిలో 29 మంది ఫస్ట్ లిస్టులో ఎంపిక**

**దుగ్గొండి, నేటిధాత్రి:** దుగ్గొండి మండలంలోని రేకంపల్లి గ్రామంలో గల లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ గురుకుల్ సెట్ పరీక్షలో విశేష ఫలితాలు సాధించారు. గత నెల ఫిబ్రవరి 22న నిర్వహించిన గురుకుల సెట్ పరీక్షకు పాఠశాలకు చెందిన 4వ తరగతి 35 మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో 29 మంది ఫస్ట్ లిస్టులో ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ గట్టి కొప్పుల విజేందర్ విద్యార్థులను అభినందించారు. నిరుపేద విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తున్న ఏకైక పాఠశాల లిటిల్ ఫ్లవర్ స్కూల్ అని ఆయన తెలిపారు. గత 17 సంవత్సరాలుగా ఎంతో కష్టపడి పేద పిల్లలకు విద్యా దారి చూపిస్తున్నామని అన్నారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలను, తమకు విద్య నేర్పిన గురువుల ఆశయాలను నిలబెట్టాలని సూచించారు. అలాగే పిల్లల భవిష్యత్తు కోసం లిటిల్ ఫ్లవర్ యాజమాన్యం ఎల్లప్పుడూ సేవ చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ విజయానికి పాఠశాల ఉపాధ్యాయులు జి. అనిత, జి. రాధిక, ఎన్. సుప్రజా, ఎస్. విష్ణు, బి. సుధాకర్, డి. జీవన్, మను కృష్ణలు విశేషంగా కృషి చేశారని తెలుపుతూ వారిని అభినందించారు.



# గురుకుల ప్రవేశ ఫలితాల్లో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ జయకేతనం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మండలంలో గల బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు గురుకుల విద్యాలయ సమితి విడుదల చేసిన 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 10 సీట్లను సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ ప్రవేశ పరీక్షలో లౌక్య, శ్రేయాన్స్, సాత్విక్, సహస్ర, అరుణ్, చంద్ర అఖిల్, శరణ్య, స్నిగ్ధ శ్రీ, హర్షిత, దీపక్ అర్హత సాధించారు. అనంతరం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య మన భవిష్యత్తుకు పునాది వంటిదని, మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. జ్యోతి విద్యార్థులకు పూల బొకేలు అందజేసి అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రంప్ యుద్ధోన్మాదానికి మోడీ వత్తాసు ప్రజలకు తీవ్ర నష్టంలి



**ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాలతో ప్రపంచంలో చమురు, గ్యాస్ సంక్షోభం...**

**ఎన్నికల హామీలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు**

**నర్సంపేట, నేటిధాత్రి:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదిపత్య ధోరణితో యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ దేశాల మధ్య విభేదాలు పెంచి ప్రపంచ అశాంతికి కారణమవుతున్నారని, అలాంటి విధానాలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాదగోని రవి మాట్లాడుతూ ఇరాన్--ఇజ్రాయిల్--అమెరికా యుద్ధాల వల్ల అమాయక ప్రజలు, మహిళలు, పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలతో అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, యుద్ధాలను ప్రేరేపిస్తూ ఆయుధ వ్యాపారం కొనసాగించడం దుర్మార్గమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో యుద్ధాలను వ్యతిరేకించి ప్రపంచ శాంతికి కృషి చేయాల్సిన మోడీ ప్రభుత్వం అమెరికా విధానాలకు మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. ప్రజలు యుద్ధ వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్లలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా కేటాయింపులు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్లను వ్యతిరేకిస్తూ, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలును నిరసిస్తూ ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, నాగేల్లి కొమురయ్య, మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కి ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బీసీ వెల్ఫేర్ లో సీటు సాధించారు ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు సీట్లు రాక రోజుకొకటి చొప్పున మూత పడుతున్న ప్రభుత్వ పాఠశాలలు కానీ సోమనపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం రాజు ఉపాధ్యాయులురాలు మనసా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మారేపల్లి రోహన్ జీడి దీపిక బీసీ వెల్ఫేర్ లో సీటు సాధించడానికి కృషి చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించిన సోమనపల్లి గ్రామ సర్పంచ్ రామ ఉమ దేవేందర్ గ్రామ పెద్దలు విద్యార్థుకి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దుగ్గొండి ఎమ్మార్వోగా ముస్కు సమ్మక్క బాధ్యతలు

**దుగ్గొండి, నేటిధాత్రి:** దుగ్గొండి మండలం ఎమ్మార్వోగా మూసుకు సమ్మక్క బాధ్యతలు చేపట్టారు. ఆమె గతంలో హనుమకొండ కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్నది. కాగా ఇటీవల జరిగిన తాహసిల్దార్ ల బదిలీల నేపథ్యంలో దుగ్గొండి మండల తహసిల్దార్ నియమితులయ్యారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టగా కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు, వివిధ రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు నాయకులు ఆమెను కలిసి అభినందించారు.




# మహాత్మ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి



ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలో మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్ కోరారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మ గాంధీ చేసిన త్యాగాలు, ఆయన చూపిన అహింసా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. పట్టణంలో గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే యువతకు చరిత్రపై అవగాహన పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో దేశభక్తి భావనను పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగిన స్థలాన్ని గుర్తించి విగ్రహం ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధితో పాటు చారిత్రక మహానుభావుల స్మృతులను కాపాడటం కూడా సమాజ బాధ్యత అని మల్లేష్ గౌడ్ తెలిపారు.

# ధర్మకాంట ప్రారంభించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, నేటిధాత్రి:** దామెర మండలం దుర్గంపేట గ్రామ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన డీవీఆర్ ధర్మకాంటను బుధవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, వ్యాపారులకు ధర్మకాంట ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాలు పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల తూకం ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. స్థానిక ప్రజలు, రైతులు ఈ ధర్మకాంటను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులా...



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాల్లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ. విచారణ .పేరిట వేధిస్తున్నందుకు. నిరసన వ్యక్తం చేయగా మాపై కేసులు నమోదా. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. ఫిబ్రవరి నెల ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసనలోభాగంగా తంగళ్ళపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని. ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నీ విచారణ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం .కక్ష.పూరిత వైఖరితో .వేధిస్తున్నందుకు ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా తంగళ్ళపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో దిష్టిబొమ్మ దహనం నిరసనలు.చేయడం జరిగిందని. అందులో తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో. కేసులు నమోదు చేశారని. తంగళ్ళపల్లి మండలం నుండి 18 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేసి ఈరోజు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాట్లాడుతూ ఎటువంటి కేసులకు భయపడేది లేదని బిఆర్ఎస్. పార్టీ నాయకులు వేధిస్తే .ఊరుకునేది .లేదని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. బిఆర్ఎస్ నాయకత్వాన్ని .వేధించడం మానుకొని ప్రజలకు ఇచ్చిన ఆరు .గ్యారెంటీలనుఅమలు చేయాలని. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో ప్రభుత్వం చేస్తున్న అణిచివేత ధోరణి ప్రజా వ్యతిరేకత విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు కేటీఆర్ నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండ.గడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు మద్దతుగా. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లిరామ్మోహన్ సంఘీభావం ప్రకటించారు అరెస్టు కేసులు నమోదైన వారిలో. బిఆర్ఎస్.పార్టీనాయకులు. మాట్లమధు. కర్నేబాలయ్య. పూర్మాని.రాజశేఖర్.రెడ్డి. శ్యాగ దేవేందర్. బండి జగన్. తిరుపతిరెడ్డి. మీసాల కృష్ణ. దొంతినేని. చంద్రరావు. గుండి మహేష్. గుగ్గిళ్ళ ఆంజనేయులు. అల్వాల సాయి. సుంచులజీవన్. ఇమ్మ నేనిఅమర్రావు. పోచంపల్లి రంగయ్య. తిరుపతి రెడ్డి. తదితరులు ఉన్నారు

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దివ్యాంగులకు సరైన న్యాయం చేయ లేదు.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన జిల్లా దివ్యాంగ.సమితి నాయకులు దొంతనేని.చంద్రరావు . మాట్లాడుతూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ.పెట్టినటువంటి బడ్జెట్లో రాష్ట్రంలో దివ్యాంగులకు తీవ్ర అన్యాయం చేసి. నిరాశ మిగిలించిందని తెలియజేస్తూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకొని. దివ్యాంగుల కోసం 6,000 పింఛను మంజూరు చేయాలని తెలియజేస్తూ. గతంలో ఇచ్చిన హామీలను నెరవేస్తారని రాష్ట్రంలో దివ్యాంగులంతా ఎంతో ఆశగా ఎదురు చూశారని. కానీ ప్రభుత్వం దివ్యాంగులకు ఎటువంటి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని. బడ్జెట్లో దివ్యాంగుల సంక్షేమాన్ని కనీసం పరిగణంలోకి తీసుకోకుండా బడ్జెట్ కేటాయించడం చాలా దురదృష్టకరమని. గత ప్రభుత్వం దివ్యాంగులకు 4000 రూపాయలు .పింఛన్ ఇచ్చిన మాట నిలుపుకున్న ఆనాటి ప్రభుత్వం. అలాగే ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దివ్యాంగులకు 6000 .పింఛన్ ఇస్తామని .మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ప్రభుత్వం చెల్లించడం లేదని వెంటనే దివ్యాంగుల సంక్షేమానికి సరిపడా బడ్జెట్ కేటాయించాలని ఇచ్చిన మాట ప్రకారం 6000. రూపాయల. పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ లేని పక్షంలో వచ్చే మాసంలో తెలంగాణ వ్యాప్తంగా దివ్యాంగుల ఆధ్వర్యంలో తీవ్రమైన నిరసనలు కార్యక్రమాలు చేపడతామని. ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ వెంటనే దివ్యాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాజన్న సిరిసిల్ల జిల్లా దివ్యాంగుల సమితిల ఆధ్వర్యంలో జిల్లా నాయకులు దొంతినేని చంద్రరావు డిమాండ్ చేశారు

# గణపురం మండలంలో ని ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఓరుగంటి కృష్ణ గౌడ్

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ఉప సర్పంచుల ఫోరం రాష్ట్రఅధ్యక్షులు ఎల్ రాములునాయక్ ఉపాధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ , ఉపాధ్యక్షులు మొగిలి శంకర్ ఆధ్వర్యంలో బుధవారం గణపురం మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుని ఎన్నిక నిర్వహించడం జరిగింది గణపురం ఉప ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఓరుగంటి కృష్ణ గౌడ్ తెలిపారు గౌరవ అధ్యక్షులుగా పోనగంటి మాలహల్ రావు ఉపాధ్యక్షులుగా గుర్రం లావణ్య మల్లయ్య మైలారం వర్కింగ్ ప్రెసిడెంట్ కనిపర్తి వినయ్ అప్పయ్య పల్లె ప్రధాన కార్యదర్శి, మారవేణి ఐలయ్య బుద్ధారం కోశాధికారి చౌదరి స్వప్న రాజయ్య బసవరాజు పల్లి ప్రచార కార్యదర్శిగా. దంసాని శ్రీకాంత్ నగరం పల్లె సహాయ కార్యదర్శిగా తూర్పునూరి రమేష్ గౌడ్ కర్కపల్లి అధికార ప్రతినిధిగా తరిగొప్పుల రాజు కొండాపూర్ కమిటీ మెంబర్లుగా ఇనుముల మమత అనిల్ సీతారాంపూర్ భోగం రమా సాయిలు బురకాయల గూడెం బరిగల శోభ బిక్షపతి గాంధీనగర్ ఎన్నికయ్యారు.



# శోక సద్రంలో ఉన్న దళిత కుటుంబానికి భరోసా.

**పేద కుటుంబానికి అండగా 'సమ్మి గౌడ్ ఫౌండేషన్'.. మృతుడు సోమారపు సాయిలు కుటుంబానికి పరామర్శ, క్వింటాల్ బియ్యం వితరణ.. క్లిష్ట సమయంలో ఉదారత చాటుకున్న అండగా సమ్మిగౌడ్ - కోతి వెంకటేశ్వర్లు గౌడ్ , మల్లయ్య యాదవ్**

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామం - మానవత్వమే మతం అని చాటుతూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. ఇంటికన్నె గ్రామానికి చెందిన దళిత కుటుంబ పెద్ద సోమరపు సాయిలు ఆకస్మిక మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ విషయం కోతి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లయ్య విషయం తెలుసుకున్న ఫౌండేషన్ అధినేత చిలివేరు సమ్మి గౌడ్, బుధవారం బాధితుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. సాయిలు భార్య పూలమ్మ, కుమార్తె రమ్య మరియు వారి పిల్లలను ఓదార్చిన, సాయిలు చితపటానికి పూలు వేసి నివాళి అర్పించారు సమ్మి గౌడ్, "మేము ఉన్నాం.. అధైర్య పడకండి" అంటూ వారికి ధైర్యాన్ని నూరిపోశారు. ఇంటికన్నే గ్రామ పెద్దలు, కేవలం మాటలతో సరిపెట్టకుండా, తక్షణ సహాయంగా కింద ఆ కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు..





**గ్రామ నాయకుల ప్రశంసలు...**

ఈ మానవీయ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..కేసముద్రం మండలంలో పార్టీలకు, కులాలకు, మతాలకు, సంబంధం లేకుండా కడు భీధవాడు కష్టం లో ఉన్నడు అనీ తెలియజేసిన వెంటనే భాదిత కుటుంబాలు క్లిష్ట సమయం లో ఉన్న సందర్భంలో స్పందించి వారి, వారి గ్రామానికి వచ్చి సమ్మి గౌడ్ చేస్తున్న సామాజిక సేవలు వెలకట్టలేనివి అని వారు ఈ సందర్భంగా కొనియాడారు..కార్యక్రమంలో సమ్మిగౌడ్ వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, కోతి వెంకటేశ్వర్లు, భూక్య దేవేందర్, చెలగోల కట్టయ్య, చిలగోల ముత్తయ్య, మిట్టగడుపుల యాకయ్య, కదిర రాజు, దోమ్మటి రాజు, కదిరి హరీష్, వర్దల్లి రంజిత్, బానోతు యాకోబు, మంగ్య, వార్డు సభ్యులు బోళ్ళ రమేష్, దారావత్ లాలు, భూక్య వెంకన్న తదితరులు పాల్గొని సమ్మి గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ ఐ బి అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ బి అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వీటు తో శాలువా కప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య తో కుక్క ముడి రమేష్ బిజెపి ఒకటవ వార్డ్ మెంబర్ బానోత్ సంగులాల్ జిల్లా ఎస్టి సెల్ నాయకులు మండల నాయకులు మామిడిపల్లి మల్లయ్య మామిడి రవి గుండ సంపత్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్ర అభివృద్ధికి కమిటీ సభ్యుల సహకారం

## మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని శాంతి నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలో ఏఎన్ఎంఎస్సి కమిటీ సమావేశం ప్రాజెక్ట్ సిడిపిఓ మధురిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాతా శిశు సంక్షేమం కోసం పౌష్టికాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్ర అభివృద్ధి కోసం ఏఎన్ఎంఎస్సి కమిటీ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్, కౌన్సిలర్ బత్తిని రాజేందర్ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలు గాజుల జ్యోతి, జగన్నాధ దీపికలకు శ్రీమంతం నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గర్భిణీగా నమోదైనప్పటి నుండి పిల్లలకు ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ప్రభుత్వం అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ, స్థానిక అంగన్వాడీ టీచర్లు దాసరి రమాదేవి, నల్లా భారతి, గౌర్రె రాధ, బత్తిని శిరీష, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు నాడెం రాజ్యలక్ష్మి, బాలుగు రజిత, ఆర్పి అనిత, జ్యోతి, దీపిక, సంధ్య, మమత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలో న్యూ విజన్ హై స్కూల్ విద్యార్థుల ఘన విజయం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మండలం లక్నేపల్లి శివారు గిర్నిబావి సమీప న్యూ విజన్ హై స్కూల్ విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష (5వ తరగతి) ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. మంగళవారం వెలువడిన గురుకుల ఎంట్రెన్స్ ఫలితాల్లో మొత్తం 25 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 25 మంది విద్యార్థులు సీట్లు సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ ఎరుకల మహిపాల్ రెడ్డి మరియు గురుకుల్ టీచర్లు అభినందించారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని వారు ఆకాంక్షించారు.

# సిఎస్ఆర్ కింద పన్నెండు మంది విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన వలాగ్రో కంపెనీ,




**జహీరాబాద్, నేటిధాత్రి:** ఈదులపల్లి పేద విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు మరి ముఖ్యంగా బాలికల చదువును ప్రోత్సహించేందుకు వలాగ్రో కంపెనీ వారు ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు బాలికలకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు అలాగే దేవరపల్లి గ్రామం నుండి వచ్చే విద్యార్థులు కాలినడకన ప్రతిరోజు ఆరు కిలోమీటర్లు నడుస్తూ పాఠశాలకు వస్తున్నారు . వారిని దృష్టిలో పెట్టుకొని ఇబ్బంది కాకుండా దేవరంపల్లి విద్యార్థులకు కూడా సైకిల్ పంపిణీ చేయడం జరిగింది . పాఠశాల అభివృద్ధిలో మా వంతు కృషి చేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. సైకిల్ పంపిణీ చేసినందుకు గాను విద్యార్థులు పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు సమస్త ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామకృష్ణ భాను మరియు శ్వేత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గ్రామ సర్పంచ్ సంగమని నాగేష్ పాటిల్ రాచయ్య స్వామి పాండు ఏపిసి అధ్యక్షురాలు శోభమ్మ పాఠశాల ఉపాధ్యాయులు సి ఆర్ పి రాజు మరియు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# ఉచిత కంటి పరీక్షలు: 18 మందికి బీదర్ లో ఆపరేషన్లు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గంలోని డప్పూర్ గ్రామంలో బుధవారం బీదర్ షాలిన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బురుజు జగదాంబ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 100 మందికి పైగా గ్రామస్తులకు వైద్యులు డాక్టర్ సైదులు, రేఖ, మౌనిక తదితరులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. చికిత్స పొందిన 18 మందికి ఈ నెల 25న బీదర్ లోని సాలిన్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, రాజు, సలీం, పండరి గౌడ్, ఖాజా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంతల వేలం వాయిదా

## మున్సిపల్ కమిషనర్ అంజయ్య



**పరకాల, నేటిధాత్రి:** 2026-27 సంవత్సరానికి గాను పరకాల మున్సిపాలిటీలోని తైబజార్, పశువుల సంత మరియు గొర్రెలు మేకల సంతలకు సంబంధించిన వేలాన్ని 31 మార్చి మంగళవారంనకు వాయిదా వేస్తున్నట్టు పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ వేళలో పాల్గొనాలనుకునేవారు 2లక్షల డిడి,5లక్షల ఇంటి వ్యాలివేషన్ సర్టిఫికెట్స్ మరియు 9చెక్కులు,2500 రూపాయల షెడ్యూల్ ఫామ్ రుసుము చెల్లించి 30 మార్చి సాయంత్రం 5గంటల వరకు కార్యాలయంలో సమర్పించి మంగళవారం 11గంటలకు వేలంలో పాల్గొనాలని తెలిపారు. ఏదైనా వివరాలకోసం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# గిరిజనులకు ఉచిత వైద్య సేవలు జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో, అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో బుధవారం రోజున పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరంజిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహించామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మెడికల్ క్యాంపులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 6200 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ (హైదరాబాద్), ఏకశిల హాస్పిటల్ (హనుమకొండ), సిగ్మా హాస్పిటల్, కూరపాటి హాస్పిటల్స్, శరత్ లేజర్ ఐ కేర్ (హనుమకొండ), భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 34 మంది వైద్యులు 9 విభాగాల్లో సేవలు అందించారు. ఈ శిబిరంలో గుండె, మూత్రపిండాలు, జనరల్ మెడిసిన్, స్త్రీరోగాలు, కంటి, చర్మ, చెవి-ముక్కు-గొంతు, ఎముకలు మరియు కీళ్ల సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించబడ్డాయి. అదనంగా రక్త పరీక్షలు, టుడికో ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీదేవి, డీఎస్పీ సూర్యనారాయణ, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అందరికీ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు.




**నల్లబెల్లి, నేటిధాత్రి:** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం తిరుపతిరెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజల మన్ననలు పొందాలని . ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, సర్పంచ్ సిద్ధ సంతోష్, నాయకులు వెంగళ దాసు రమేష్, బాలాజీ నాయక్, బత్తిని మల్లయ్య, పోగుల కుమారస్వామి, వైనాల పవన్, రఫీద్, పోలు దాసరి రాము కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పరీక్షల్లో ఎస్.జీ.వీ విద్యార్థుల ప్రతిభ




**మంచిర్యాల, నేటిధాత్రి:** చెన్నూర్ పట్టణంలోని ఎస్ జీ వీ ఇంగ్లీషు మీడియం స్కూల్ కు చెందిన 18 మంది 4వ తరగతి విద్యార్థులు గురుకుల ఎంట్రెన్స్ పరీక్షలో (టీజీ సీఈటి 2026 )ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో 4వ తరగతి అభ్యసిస్తున్న 18 మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాదించారని పాఠశాల కరస్పాండెంట్ చల్ల సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆత్మకూరి రమేష్,అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జి చేకూర్తి మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల నేతన్నల కష్టాలపై విన్నపం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను, మంత్రులు తుమ్మలను కలిసిన కేటీఆర్.... రూ. 38 కోట్ల విద్యుత్ భారం రద్దు చేయాలి... సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి.. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలు ఇవ్వాలి... కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని కోరుతూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని కలిశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారంపై ఆయనకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు.



**రూ. 38 కోట్ల విద్యుత్ భారం రద్దు చేయాలి....**

2016 నుండి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్‌చార్జిలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను అదుకోవాలన్నారు.


**కెటిఆర్ గారు ప్రభుత్వానికి చేసిన ప్రధాన విన్నపాలు...** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలు ఇవ్వాలి. కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, అది వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. కెటిఆర్ తోపాటు ఎమ్మెల్సీ ఎల్. రమణ కూడా ఉన్నారు

# విద్యారంగ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,ప్రహరీ గోడహొఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు,భోజనశాల నిర్మాణ పనులు,అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతర్గత రహదారులు,మురుగు కాలువల వ్యవస్థ,నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,రహదారులు,మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని,ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుధ్య నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోనిహొపల్లె దవాఖానను సందర్శించి వార్డులు, మందుల నిల్వలు,పారిశుధ్య నిర్వహణ,రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని,ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హాలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్కగ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%౩% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%౩% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# ఆయిల్ సంక్షోభంలో భారత్!

●మధ్యప్రాచ్య యుద్ధ ప్రభావంతో చమురు భద్రతపై ముప్పు
●ద్రవ్యోల్బణం, రవాణా, ఎరువులు, విద్యుత్ రంగాలపై ప్రభావం తీవ్రం కావొచ్చు

న్యూఢిల్లీ/వాషింగ్టన్, నేటిధాత్రి:
మధ్యప్రాచ్యంలో మళ్లీ చెలరేగిన యుద్ధ ఉద్రిక్తతలు భారత్‌ను తీవ్రమైన ఆయిల్ సంక్షోభం వైపు నెట్టే ప్రమాదం కనిపిస్తోంది. గల్ఫ్ దేశాల చమురు సరఫ రాపై అధికంగా ఆధారపడిన భారత ఆర్థిక వ్యవస్థకు, ఇరాన్–అమెరికా–ఇజ్రాయెల్ ఘర్షణలు కొత్త ఆందోళనగా మారాయి. చమురు ధరల పెరుగుదలతో పాటు సరఫరా అంతరాయం ఏర్పడితే, రవాణా, వ్యవసాయం, ఎరువులు, విద్యుత్ ఉత్పత్తి, ద్రవ్యోల్బణం వంటి కీలక రంగాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంది. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తి, సోలార్ విద్యుత్ సామర్థ్యం పెరుగుతున్నప్పటికీ, ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారత్ ఇంకా పూర్తి స్థాయిలో ముందుకు సాగలేకపోయింది. ముఖ్యంగా రవాణా రంగం ఇంకా పెట్రోల్, డీజిల్‌పైనే ఆధారపడి ఉంది. వ్యవసాయ రంగంలోనూ అనేక రాష్ట్రాల్లో పంపుసెట్లు డీజిల్‌పైనే నడుస్తుండటం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. భారతదేశంలో రైల్వేలు భారీగా విద్యుదీకరణ సాధించినప్పటికీ, మొత్తం చమురు వినియోగంపై దాని ప్రభావం పరిమితంగానే ఉంది. మరోవైపు, ఎరువుల కర్మాగారాలు సహజవాయువుపైనే ఆధారప డుతుండగా, వాటికి అవసరమైన కీలక రసాయనాలు కూడా గల్ఫ్ ప్రాంతం నుంచే దిగుమతి అవుతున్నాయి.

**భారత్‌పై ప్రభావం పడే కీలక రంగాలు**

1) రవాణా రంగం
పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల
సరుకు రవాణా ఖర్చులు పెరుగుదల
బస్సులు, ట్రక్కులు, ప్రైవేట్ వాహనాలపై ప్రభావం

2) వ్యవసాయం
డీజిల్ పంపుసెట్ల వినియోగ వ్యయం పెరుగుదల
ఎరువుల తయారీ, సరఫరాపై ఒత్తిడి
సాగు ఖర్చులు పెరిగే అవకాశం

3) విద్యుత్ పరిశ్రమ
గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి వ్యయం పెరుగుదల
పరిశ్రమల ఇంధన వ్యయం పెరుగుదల
ఉత్పత్తి ఖర్చులు పెరిగే ప్రమాదం

4) ద్రవ్యోల్బణం
రవాణా ఖర్చులతో వస్తువుల ధరలు పెరుగుదల
మార్కెట్‌లో వినియోగదారులపై భారం



**యుద్ధం ఆగినా దెబ్బ వెంటనే తగ్గదు**

ప్రస్తుత యుద్ధ పరిస్థితులు వెంటనే చల్లారినా, దాని ప్రభావం తగ్గడానికి కనీసం ఐదు నుంచి ఆరు నెలలు పట్టే అవకాశం ఉందని ఆర్థిక, ఇంధన రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పెరిగితే, ప్రపంచ చమురు రవాణా గొలుసుపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లోధరలను మరింత ఎగదోసే ప్రమాదం ఉంది.

అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన ప్రతిసారీ చమురు ధరలు ఒక్కసారిగా ఎగసిపడటం గత అనుభవమే. దాని ప్రత్యక్ష ప్రభావం భారత్‌లో ఇంధన ధరలు, రవాణా చార్జీలు, కూరగాయలు, ఎరువులు, నిర్మాణ వ్యయం వంటి రంగాలపై కనిపిస్తుంది.

**స్వయం సమృద్ధే శాశ్వత పరిష్కారం**

ఇంధన భద్రత కోసం భారత్ తక్షణం ప్రత్యామ్నాయ మార్గాలు బలోపేతం చేయాల్సిన అవసరం స్పష్టమవుతోంది. బొగ్గు ఉత్పత్తి పెంపు, సోలార్ విస్తరణ, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం, బయోఫ్యూయెల్స్, గ్రీన్ హైడ్రోజన్, దేశీయ గ్యాస్ అన్వేషణ వంటి అంశాల్లో వేగం పెంచాల్సిన అవసరం ఉంది.

ఇక దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలంటే దేశీయ ఉత్పత్తుల వినియోగం, అవసర పంటల సాగు, వ్యవసాయ ఉత్పత్తి విభిన్నీకరణ, పారిశ్రామిక ముడిసరుకు స్థానికీకరణ వంటి చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రస్తుతం రష్యా నుంచి దిగుమతి అవుతున్న చమురులో భాగాన్ని దేశీయ వినియోగం కోసం మరింత సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. అంతేకాకుండా, ఒకే దేశంపై ఆధారపడకుండా బహుళ వనరుల నుంచి చమురు దిగుమతి వ్యూహం కొనసాగించాల్సిన అవసరం ఉంది.

# యుద్ధం ముగింపుకు 15 డిమాండ్లు



## యురేనియం అప్పగింత నుంచి హోర్ముజ్ తెరవాలన్న వరకూ షరతులు

వాషింగ్టన్, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో యుద్ధం ముగించేందుకు అమెరికా ఇరాన్‌కు 15 పాయింట్ల కాల్పుల విరమణ ప్రణాళిక పంపినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ప్రణాళికలో ఇరాన్ అణు కార్యక్రమంపై కఠినమైన నియంత్రణలు విధించే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రధాన షరతులు:**

యురేనియం శుద్ధి పూర్తిగా నిలిపివేయాలి
సుమారు 450 కిలోల యురేనియం నిల్వ అప్పగించాలి
నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డో అణు కేంద్రాలపై పరిమితులు
హోర్ముజ్ జలసంధి ప్రపంచ రవాణాకు తెరవాలి
క్షిపణి కార్యక్రమాన్ని పరిమితం చేయాలి
మిత్ర మిలీషియాలకు మద్దతు నిలిపివేయాలి

అమెరికా అదనపు బలగాలను పశ్చిమాసియాకు తరలిస్తూనే, మరోవైపు దౌత్యపరమైన మార్గాలను కూడా సమాంతరంగా కొనసాగిస్తోందని తెలుస్తోంది.

# ట్రంప్ మరో కీలక నిర్ణయం

## ఇరాన్ సమీపంలో 2,000 ఎలైట్ పారాట్రూపర్ల మోహరింపు

వాషింగ్టన్, నేటిధాత్రి:
ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగుతున్నాయంటూనే, అమెరికా మరో కీలక సైనిక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ భూభాగానికి సమీపంలో 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన 2,000 మంది ఎలైట్ పారాట్రూపర్లను మోహరించినట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.



ఈ దళం అత్యవసర దాడులు, విమానాశ్రయాల స్వాధీనం, కీలక స్థావరాల భద్రత వంటి ఆపరేషన్లలో నిష్ణాతులుగా గుర్తింపు పొందింది. యుద్ధ పరిస్థితులు మరింత విషమిస్తే, భూతల దాడులకు కూడా వీరిని వినియోగించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

## కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ డ్రోన్ దాడి

టెహ్రాన్/కువైట్, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత భీకరరూపం దాల్చుతున్నాయి. తాజా పరిణామంలో కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ డ్రోన్ దాడి జరిపినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

విమానాశ్రయ పరిసరాల్లో ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌ను డ్రోన్ ఢీకొనడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఎగసిపడటంతో ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రాణనష్టం జరగలేదని, అయితే ఆస్తి నష్టం జరిగినట్లు కువైట్ వర్గాలు తెలిపాయి.



**భారత్‌కు ఇదే హెచ్చరిక గంట**

మధ్యప్రాచ్య సంక్షోభం భారత్‌కు మరోసారి ఒక కఠినమైన పాఠం చెబుతోంది –చమురు దిగుమతులపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థ ఎప్పుడైనా కుదేలవొచ్చు.

**అందుకే:**

ఇంధన స్వయం సమృద్ధి
దేశీయ ఉత్పత్తి
సోలార్ & ఎలక్ట్రిక్ మొబిలిటీ
వ్యవసాయ–పారిశ్రామిక స్థానికీకరణ
వ్యూహాత్మక చమురు నిల్వలు
ఇవన్నీ ఇకపై ఎంపికలు కాదు– అత్యవసర జాతీయ అవసరాలు.

# రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

●డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
●కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
●కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞాప్తి చేస్తున్నా' అని అన్నారు.



# ఆర్థిక వృద్ధిపై ఒత్తిడి

●ట్రంప్ సంచలన ప్రకటన
●“ఇరాన్‌పై యుద్ధంలో గెలిచాం”

వాషింగ్టన్, నేటిధాత్రి:
ఇరాన్‌తో జరుగుతున్న ఘర్షణలో తాము విజయం సాధించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ యుద్ధంలో ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీశామని, ఆ దేశం ఇకపై అణ్వాయుధాల అభివృద్ధి దిశగా అడుగులు వేయకూడదనేదే తమ మొదటి షరతని ఆయన పేర్కొన్నారు.

ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని, అమెరికాతో ఒప్పందం చేసుకునేందుకు టెహ్రాన్ ఆసక్తి చూపుతోందని ట్రంప్ చెప్పారు. అయితే ఈ వ్యాఖ్యలను ఇరాన్ పూర్తిగా తోసిపుచ్చింది. అమెరికాతో ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ వర్గాలు స్పష్టం చేశాయి.

# శ్రీ వేద పాఠశాల ప్రభంజనం

## గురుకుల ప్రవేశాల్లో 100శాతం విజయం

శాయంపేట నేటిధాత్రి,:
శ్రీ వేద పాఠశాల మరోసారి అద్భుత ప్రతిభను చాటుకుంది. 5వతరగతి తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో పాఠ శాల నుంచి హాజరైన 10 మంది విద్యార్థులందరూ మొ దటి విడత లోనే గురుకు లాల్లో సీట్లు సాధించి 100 శాతం ఫలితాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభపై ఆనందం వ్యక్తం చేసిన పాఠశాల కర స్పాండెంట్ విజయ్, ఇది గురువుల శ్రద్ధ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఫలితమని పేర్కొన్నారు. విజ యం సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాంక్షించారు. పాఠ శాల ఈ విజయంతో విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు,విద్యార్థులు పాల్గొన్నారు




# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత


●నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత
●బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు



హైదరాబాద్, నేటిధాత్రి:
అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. తెలంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఆ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉ న్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి


## అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసులు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే 5వ నెంబర్ రైసినా రోడ్‌లోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ని కూడా ఖాళీ చేయాలని ఆదేశించారు. మార్చి 28లోపు రెండు ప్రాంగణాలను ఖాళీ చేయాలని డెడ్‌లైన్ విధించారు అధికారులు. 1978 నుంచి అంటే దాదాపు 48 ఏళ్ల నుంచి అక్బర్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను కాంగ్రెస్ నిర్వహిస్తోంది. అయితే, బలవంతపు తొలగింపును అడ్డుకునేందుకు న్యాయపరమైన మార్గాలను పరిశీంచి కోర్టును ఆశ్రయించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, గతేడాది కోట్లా మార్గ్‌లో తమ కొత్త ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. అయినప్పటికీ అక్బర్ రోడ్ ప్రాంగణాన్ని ఇంకా ఖాళీ చేయలేదు. పార్టీ కార్యకలాపాలు అక్కడే కొనసాగుతున్నాయి. అక్బర్ రోడ్ కార్యాలయంతో తమకు ఎంతో భావోద్వేగ బంధం ఉందని పలువురు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఈ భవనానికి చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో వైస్రాయ్ లార్డ్ లిన్లిత్‌గో కార్యనిర్వాహక మండలి సభ్యుడైన సర్ రెజినాల్డ్ మాక్స్‌వెల్ ఇక్కడే నివసించారు. 1960ల ప్రారంభంలో భారతదేశంలో మయన్మార్ రాయబారి అయిన డా.ఖిన్ కీ నివాసంగా ఉండేది. ఆ తర్వాత నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న డా.ఖిన్ కీ కుమార్తె ఆంగ్ సాన్ సూకీ చాలా సంవత్సరాలు అక్కడే నివాసం ఉన్నారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందింది. దీంతో పార్టీ చీలిపోయే పలిస్థితులు వచ్చాయి. ఇందిరాగాంధీ వర్గానికి పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఓ భవనం కావాల్సి వచ్చింది. ఇందిరా గాంధీకి విధేయుడైన అప్పటి రాజ్యసభ ఎంపీ జి.వెంకటస్వామి అక్బర్ రోడ్‌లోని తన బంగ్లాను ఇచ్చారు. ఇక, అప్పటి నుంచి కాంగ్రెస్ తరఫున ప్రధానమంత్రులైన రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, మన్మోహన్ సింగ్ సహా అందరూ దీన్ని ప్రధాన కార్యాలయంగా కొనసాగించారు.

# సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

●విద్యుత్ బాకాయిలు మాఫీ చేయండి ●డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ వినతి



హైదరాబాద్,నేటిధాత్రి:
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జీల భారంపై తుమ్మలకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు.

సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు. 2016 నుంచి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్‌చార్జీలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో తఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను అదుకోవాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు:? సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలుఇవ్వాలి. కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, అది వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. కెటిఆర్‌తో పాటు ఏంఎల్సీ ఎల్ రమణ కూడా ఉన్నారు

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999